Description of Mortgaged Property Site And Daba House Bearing D.No. 104-11-430 An Extent Of 40.33 Sq.Yards Or 33.72 Sq.Meters Site In Survey No.46, Situated At Hukkumpeta Gram Panchayat, Hukkumpeta Village, Rajamahendravaram Rural Mandal, Within The Limits Of Sri Kadiyam Sub- Registrar'S Office Limits, And The Property Situated Within The Following Boundaries : Within The Above Boundaries Consisting Site An Extent 40.33 Sq.Yards Or 33.72 Sq.Meters And Therein Rcc Daba House Together With Doors , Doorways , Ceiling , Current Service , Water Sources , General Ways And With All Usual Easement Rights . **East: 22-0 Ft Road, West: 22-0 Ft Others Property, North: 16.6 Ft Road, South: 16.6 Ft House Belongs To Kurasala Durga Prasad**		
(Loan A/C No.) 23660000072893 & 22660000078053, Borra Chinnodu (Borrower), Borra Padma (Co-Borrower)	**09-Jul-26 Rs. 4,90,992/- Rs. Four Lakh Ninety Thousand Nine Hundred Ninety-Two Only As On 08-Jul-26**	**10-Nov-26**
Description of Mortgaged Property Rcc Roof Daba House Bearing Door No.103-5-70 In An Area Of 52-88 Sq. Yards = 44-21 Sq. Meters Covered By Rs No.34/2A Situated At Block No.5, Rajavolu Village, Within Rajavolu Gram Panchayati, Within Rajamahendravaram Rural Mandal, Within Sub Registrar Of Kadiyam, East Godavari District., Within The Following Boundaries **East: Panchayati Road 14-0, West: Panchayati Road 14-0, North: Daba House Of Jayavarapu Ramanamma 34-0, South: Daba House Of Borra Suresh 34-0**		
(Loan A/C No.) 25660000212917, Bibi Jan (Borrower), S Irfan Pasha (Co-Borrower)	**06-Jul-26 Rs. 7,47,279/- Rs. Seven Lakh Forty-Seven Thousand Two Hundred Seventy-Nine Only As On 04-Jul-26**	**10-Nov-26**
Description of Mortgaged Property An Extent Of 203.4 Sq.Yards Site Along With Rcc Building Bearing Door No.1-77 R.S.No. 76/11 Situated In 1St Ward Of Namavanipalem Village In The Hamlet Of Kolanka With In The Namavanipalem Grama Panchayath Area Tallarevu Sro, Kakinada Dist Is Bounded By: Within The Above Boundaries For An Extent Of 154.4 Sq. Yards Of Site And Rcc Dhaba House . 2Nd Item Within The Above Boundaries For An Extent Of 49 Sq. Yards Of Site **East: 1) 31-08 Feet Pathway 2) 14-06 Feet Pathway, West: 1) 31-06 Feet Pathway 2) 24-00 Feet Site Belongs To Inakoti Arjuna, North: 1) 46-06 Feet Pathway And 2Nd Item Of This Schedule 2) 24-06 Feet Cement Road , South: 1) 41-06 Feet Site Belongs To Donors / Executants 2) 21-04 Feet 1St Item Of This Schedule**		
(Loan A/C No.) 23660001386594, Degala Anjaneyulu (Borrower), Degala Lakshmi Prasanna (Co-Borrower) Nagalakshmamma Pedda (Co-Borrower) Degala Bayanna (Co-Borrower)	**27-Apr-26 Rs. 13,89,865/- Rs. Thirteen Lakh Eighty-Nine Thousand Eight Hundred Sixty-Five Only As On 27-Apr-26**	**10-Nov-26**
Description of Mortgaged Property Situated In R.D Of Anantapuramu And Srd Of Singanamala , Bukkarayasamudram Mandal , Kk Agraharam Grama Polam And Grama Panchayath Area With The Following Description . Nature Govt Dry , Sy.No. 164 , D.No. 1-322 , Asst No. 239 , Extent 77.77 Sq.Yards . In Between Measuring East To West 25 Feet Or 10.67 Meters , North To South 20 Feet Or 6.1 Meters , Total Extent 77.77 Sq.Yards . In Between House Measuring : East To West 25 Feet Or 7.62 Meters , North To South 20 Feet Or 6.1 Meters . Total Extent 500 Sq.Feet . **East: Road , West: Road , North: House Of Pedda Narasimhudu, South: House Of Pedda Katamaiah**		
(Loan A/C No.) 23660001875454, Kamireddy Obireddy (Borrower),	**08-Dec-25 Rs. 7,76,697/- Rs. Seven Lakh Seventy-Six Thousand Six Hundred Ninety-Seven Only As On 06-Dec-25**	**10-Nov-26**
Description of Mortgaged Property The Property Situated R.D Of Anantapuramu And S.R.D Of Singanamala Within The Bukkarayasamudram Mandal , Chennampalli Grama Polam , Bommalatapli Grama Panchayath Limits In The Following Description Govnt Dry Nature , Sy.No. 476 , Extent 340.66 Sq.Yards , D.No.2-76 , Asst.No. 276 , In Between Measuring : East To West : 73 Feet Or 22.26 Meters , North To South : 42 Feet Or 12.81 Meters . Total Extent 340.66 Sq.Yards , In Between House Bearing D.No.2-76 Measuring : East To West : 16 Feet Or 4.88 Meters , North To South : 40 Feet Or 12.2 Meters . Total Extent 640 Sq.Fts . Total Extent : 340.66 Sq.Yards **East: House Of Sreeramulu, West: House Of Chakali Babu, North: Road, South: House Of Mandi Narisi Reddy**		
(Loan A/C No.) 23660000937206 & 24660002680012, Mylarapu Viswanathareddy (Borrower), Mylarapu Pushpavathi (Co-Borrower)	**31-Oct-25 Rs. 7,83,393/- Rs. Seven Lakh Eighty-Three Thousand Three Hundred Ninety-Three Only & Rs. 4,41,747/- Rs. Four Lakh Forty-One Thousand Seven Hundred Forty-Seven Only As On 31-Oct-25**	**10-Nov-26**
Description of Mortgaged Property Property Situated In R.D. Of Anantapuramu And S.R.D. Of Singanamala. Bukkarayasamudram Mandal, Chennampalli Grama Polam, Bommalatapalli Grama Panchayath Area With The Following Descreption. Nature Govt.Dry, Sy.No. 452 Extent 85.18 Sq.Yards Door No. 1-63, Asst No. 63, In Between Measuring : East To West : 18.7 Feet Or 5.70 Mtrs, North To South: 41 Feet Or 12.50 Mtrs, Total Extent 85.18 Sq.Yards In Between House Measuring : In Between Measuring : East To West : 18.7 Feet Or 5.70 Mtrs, North To South: 41 Feet Or 12.50 Mtrs, Total Extent 766.7 Sq.Fts. House And Open Site Bounded By :Roof : Noon Rcc Total Extent 85.13 Sq.Yards. **East: House Of B.Nagi Reddy;, West: Open Space Of Executants'I.E, Mylarapu Viswanath Reddy;, North: Road;, South: House Of B.Nagi Reddy;**		

The borrower having failed to repay the amount, therefore notice is hereby given to the borrower and the public in general that the undersigned has taken possession of the property described herein above mentioned table in exercise of powers conferred on him/her under section 13(4) of the said [Act 2002] read with Rule 8 of the said rule on the date mentioned in the above table. "The borrower's attention is Invited to provisions of sub section (8) of section 13 of the Act read with rule 8 (6), in respect of time available, i.e. 30 days from this intimation, to redeem the secured assets."

The borrower in particular and the public in general is hereby cautioned not to deal with the property and any dealings with the property will be subject to the charge of the **AU Small Finance Bank Limited (A Scheduled Commercial Bank)** for the amount and interest thereon mentioned in the above table.

Date : 13/11/2026 **Place : Andhra Pradesh** **Authorised Officer AU Small Finance Bank Limited**

ముంచేసిన తుపానులు

- 4.71 లక్షల హెక్టార్లలో పంట నష్టం
- రోడ్డునపడ్డ 7.22 లక్షల రైతులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

అర్నబ్, మురసు తుపాన్ల కారణంగా రాష్ట్ర వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లింది. తుపాన్ల ప్రభావంతో వేలాది హెక్టార్లలో పంటలు దెబ్బతినగా, లక్షలాది మంది రైతులు నష్టపోయారు. ప్రణాళిక శాఖ ఇచ్చిన తాజా నివేదిక మేరకు 4.71 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరగ్గా... 7.22 లక్షలమంది రైతులు నష్టపోయినట్లు గుర్తించారు. ఇంకా వేల గ్రామాల్లో సర్వే నిర్వహించాల్సి ఉందని, అది కూడా పూర్తయితే నష్టం మరింత పెరిగే అవకాశాలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. అర్నబ్ తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని 294 మండలాల పరిధిలోని 7,877 గ్రామాల్లో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయి. మొత్తం 5.27 లక్షల మంది రైతులకు చెందిన 3.29 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఇప్పటివరకు 180 మండలాలు, 1,809 గ్రామాల్లో పంట నష్టాల ఎన్యుమరేషన్ పూర్తి కాగా, ఇందులో 3.04 లక్షల మంది రైతులకు చెందిన 1.96 లక్షల హెక్టార్లలో పంట నష్టాన్ని గుర్తించారు. ఇంకా 114 మండలాలు, 6,068 గ్రామాల్లో ఎన్యుమరేషన్ పెండింగ్‌లో ఉంది. ఈ ప్రాంతాల్లో 2.23 లక్షల మంది రైతులకు చెందిన సుమారు 1.33 లక్షల హెక్టార్లలో పంట నష్టాన్ని అంచనా వేయాల్సి ఉంది.

తాజా నివేదిక మేరకు కృష్ణా జిల్లాలో 26,328 హెక్టార్లు, శ్రీకాకుళం జిల్లాలో 25,605 హెక్టార్లు, కాకినాడ జిల్లా 18,782 హెక్టార్లు, తూర్పుగోదావరి జిల్లాలో 14,157 హెక్టార్లు నష్టపోయినట్లు తేల్చారు. మొత్తం నష్టాల గణన పూర్తయితే రైతులకు జరిగిన వాస్తవ పంట నష్టం, ఆదాయంపై ప్రభావం, అవసరమైన పరిహార సాయం తదితర అంశాలపై స్పష్టత రానుందని అధికారులు అంటున్నారు.

మురసు నష్టం రూ.874.89 కోట్లు

మురసు తుపాను కారణంగా ప్రస్తుత పంట సీజన్‌లో వ్యవసాయ రంగానికి గణనీయమైన నష్టం వాటిల్లింది. మురసు తుపాను వల్ల జరిగిన మొత్తం ఆర్థిక నష్టాన్ని రూ.874.89 కోట్లుగా అంచనా వేశారు. రాష్ట్రంలో సాగు చేసిన మొత్తం 5.64 లక్షల హెక్టార్లలో 1.42 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. అంటే మొత్తం సాగు విస్తీర్ణంలో సుమారు 25.3 శాతం పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. ఈ తుపాను ప్రభావంతో 1.95 లక్షల మంది రైతులు నష్టాలను ఎదుర్కొన్నారు. మొత్తం 3.63 లక్షల మెట్రిక్ టన్నుల వ్యవసాయ ఉత్పత్తి నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. దీనివల్ల వ్యవసాయ దిగుబడులు తగ్గడంతో పాటు రైతుల ఆదాయంపైనా ప్రభావం పడనుందని నివేదికలో చెప్పడం విశేషం. నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద నిబంధనల ప్రకారం రూ.344.37 కోట్ల సహాయం ఇవ్వాల్సిఉంటుందని కూడా అంచనా వేశారు. తదుపరి పంట సీజన్‌లో తిరిగి సాగు చేపట్టేందుకు ఈ సాయం ఉపయోగపడనుందని పేర్కొన్నారు.

అర్నబ్ తుపానుకు సంబంధించి మిగిలిన ప్రాంతాల్లో ఎన్యూమరేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, మురసు తుపాను బాధిత రైతులకు అంచనా వేసిన ఇన్‌పుట్ సబ్సిడీని సకాలంలో అందించడం కీలకంగా మారింది. పంట నష్టాల నుంచి రైతులు కోలుకునేందుకు, తదుపరి సీజన్‌లో సాగు కార్యకలాపాలను పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కూడా అధికారులు చెబుతున్నారు.

కళ్లముందే కుళ్లిన కష్టం

- చేసేది లేక ట్రాక్టర్‌తో దున్నేసిన రైతు

ప్రజాశక్తి - ముమ్మిడివరం(డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా)

ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికందే సమయంలో తుపాను రూపంలో వచ్చిన ప్రకృతి వైపరీత్యం అన్నదాతను కోలుకోలేని దెబ్బతీసింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 15 ఎకరాల్లోని వరి పంట పూర్తిగా నేలవాలి, నీట మునిగి కుళ్లిపోయింది. దిక్కుతోచని స్థితిలో ఓ రైతు తన పంటను తానే ట్రాక్టర్‌తో దమ్ము చేసి దున్నేశాడు.

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని బొండాయి కోడుతూము ప్రాంతానికి చెందిన రైతు గొరింట రాంబాబు రాజు వ్యవసాయమే ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. ఈ ఏడాది తన సొంత భూమి ఐదు ఎకరాలతో పాటు మరో పది ఎకరాలు కౌలుకు తీసుకున్నారు. మొత్తం 15 ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. ఇటీవల అర్నబ్, మురసు తుపానుల ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వరి పంట పూర్తిగా నేలవాలింది. నీరు బయటకు వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో పంట మొత్తం కుళ్లిపోయే పరిస్థితి ఏర్పడింది. పంటను కాపాడుకునే మార్గం లేక విధిలేని పరిస్థితుల్లో శుక్రవారం ట్రాక్టర్ తో పంటను దమ్ము చేసేశారు. ఈ ఘటన పలువురిని కంట తడి పెట్టించింది. తుపాను కారణంగా సుమారు రూ.తొమ్మిది లక్షల వరకు పంట నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి పంట నష్టాన్ని నమోదు చేసుకుని వెళ్లారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్ట పరిహారం అందించాలని కోరుతున్నారు.



నేల వారిన పంటను దమ్ము చేస్తున్న రైతు

శాంతిభద్రతలు విఫలం

- వైసిపి అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమై, ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైందని వైసిపి అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యుత్ డిమాండ్, ప్రభుత్వ ఆదాయం, నిరుద్యోగ రేటు అంశాలు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక తిరోగమనానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ సంస్థలైన కాగ్, ఎపిఇఆర్‌సి గణాంకాలే రాష్ట్ర దుస్థితిని బయటపెడుతున్నాయని తెలిపారు. విద్యుత్ డిస్కాం 2023-24లో 79,758 మిలియన్ యూనిట్లు ఉండగా, 2025-26 నాటికి 78,546 మిలియన్ యూనిట్లకు తగ్గిందన్నారు. కొత్త పరిశ్రమలు వచ్చి ఉంటే విద్యుత్ వినియోగం తగ్గేదా? అని ప్రశ్నించారు. పరిశ్రమల స్థాపన కేవలం ప్రచారమేనని, ప్రజల కొనుగోలు శక్తి పెరిగితే ఇళ్లలో విద్యుత్ వినియోగం పెరుగుతుందని అన్నారు. 20 లక్షల ఉద్యోగాలిచ్చామని సిఎం సహా కూటమి నేతలు అబద్ధాలు చెబుతున్నారని, ఏ గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో ఎవరికి ఉద్యోగాలొచ్చాయో, పిఎఫ్, ఇఎస్ఐ లెక్కలు చూపించాలన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని, ఫీజుల ఒత్తిడితో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి రాష్ట్రంలో నెలకొందని వైసిపి స్టూడెంట్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ రవిచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

నమోదిత కార్యాలయం: 601 & 602, పెనిన్సుల బిజినెస్ పార్క్, 6వ అంతస్తు, టవర్ ఎ, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పారెల్, ముంబై-400 013

DCB BANK

బహిరంగ ప్రకటన

ఆభరణాల వేలం మరియు ఆహ్వాన నోటీసు

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు డిసిబి బ్యాంక్ లిమిటెడ్ నుండి అభరణాలు ఎదురుగా వారిచే పొందిన రుణసౌకర్యాలు మొత్తం బకాయిలు చెల్లించుటకు నోటీసులు జారీచేయబడినాయి. బకాయి మొత్తాన్ని పూర్తిగా చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టు పెట్టిన ఆభరణాలకు సంబంధించి మొదటి వేలం నిర్వహించవలసి వస్తోంది. ఈ మొదటి వేలం, దిగువ పట్టికలో పేర్కొన్న శాఖలు/ప్రాంతాలలో **14.12.2026 మరియు 15.12.2026 తేదీలలో మ.12:00 గం.ల మండి సా. 04:00 గం.ల** వరకు నిర్వహించబడుతుంది. వేలం యొక్క నిబంధనలు మరియు షరతులతో సహా మరిన్ని వివరాల కొరకు వేలంలో పాల్గొనబోయే వారు సంబంధిత బ్యాంకు శాఖను సంప్రదించవలసిందిగా సూచించడమైనది. రుణగ్రహీతలు మరియు వేలంలో పాల్గొనేవారు శాఖల చిరునామాలు/ వేలం జరిగే ప్రదేశం కోసం మా వెబ్‌సైట్ www.dcb.bank.in ను చూడవచ్చు.

క్రమం	ఖాతాదారుని ఐడి	ఖాతాదారుని పేరు	ప్రాంతం/ప్రదేశం
1	101478188	పొట్లపల్లి సుజాత	నల్లపాడు-నల్లపాడు
2	102918464	ఆనరాపల్లి మణికంఠ	విశాఖపట్నం-విశాఖపట్నం
3	104989993	సల్లాపురం సుభద్ర	కర్నూలు-కర్నూలు
4	105632112	రాయుడు నాగేశ్వరరావు	ఏలూరు-ఏలూరు
5	105796099	దంపనబోయిన శివ నాగ డి	పైడిపర్రు-పైడిపర్రు
6	106009545	దంగేటి సాయి శషాంక్	విశాఖపట్నం- విశాఖపట్నం
7	106246734	రవిపాటి సాయి కృష్ణ	పైడిపర్రు-పైడిపర్రు
8	106340702	దగ్గమల్లి కమలాకర రావు	గుంటూరు-గుంటూరు
9	107630544	పళ్ల ప్రతిమ	కాకినాడ-కాకినాడ
10	107698513	పొచ్చిరాజు మదన్ గరుప్రేమ్	ఏలూరు-ఏలూరు
11	109380428	దానరి సాయి వంశీ	ఏలూరు-ఏలూరు
12	109519850	హరిదాసు రత్నయ్య	ఒంగోలు-ఒంగోలు
13	109605469	గొట్టిముక్కుల వి మూర్తి రాజ్	విజయనగరం-విజయనగరం
14	109671898	దాలవాయి శ్రీనివాసులు	అనంతపురం-అనంతపురం
15	109725498	జనమల కోటేశ్వరి	గుంటూరు-గుంటూరు
16	104759236	పరస రంగనాథ్	ఒంగోలు-ఒంగోలు
17	105786611	షేక్ నయీమ్	ఏలూరు-ఏలూరు
18	107392482	గిడుటూరి నాగ సుబ్రమణ్య	గంగాధరపురం-గంగాధరపురం
19	107410420	ఎసి రమణ	చిట్టివలస-చిట్టివలస

ఈ ప్రచురణ ద్వారా, నంబంధిత రుణగ్రహీత (లు)/తనఖాదారు (లు)/ వారి చట్టబరమైన వారసుడికి (లు)/ నామినీలకు ఒక చివరి నోటీసు మరియు దీనిని ఇవ్వడమైనది. నిర్ణీత వేలం తేదీలోపు లేదా అంతకంటే ముందుగానే, వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా తిరిగి చెల్లించవలసిన మొత్తం మొత్తాన్ని వెంటనే చెల్లించాలి, లేనిపక్షంలో, ఆ ఆభరణాలు వేలం చేయబడతాయి. నిర్ణీత తేదీలలో వేలం చేయబడని వస్తువులను, తదుపరి ఏ రోజునైనా ముందస్తు నోటీసు లేకుండానే ఇ-వేలం లేదా ప్రైవేట్ అమ్మకం వంటి ఇతర పద్ధతుల ద్వారా విక్రయించే హక్కును, అలాగే తదుపరి నోటీసు లేకుండా వేలం లేదా అమ్మకం జరిగే స్థలాన్ని మార్చే హక్కును బ్యాంకు తన వద్దే ఉంచుకుంటుంది. వేలంలో పాల్గొనడం మరియు బిడ్‌లను ఆమోదించడం అనేది పూర్తిగా డిసిబి బ్యాంక్ వివక్షణపై ఆధారపడి ఉంటుంది. ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా(ల)ను తొలగించే లేదా వేలం తేదీ(ల)ను మార్చే అధికారం డిసిబి బ్యాంక్ లిమిటెడ్‌కు ఉంది. రుణగ్రహీతలకు ఇది చివరి బహిరంగ నోటీసు అని, దీని తర్వాత ఆభరణాల వేలం కోసం ఎటువంటి అదనపు నోటీసు ఇవ్వబడదని ఫునరుద్ఘాటించడమైనది.

ఇ వేలం **"ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏమైనా ఉంది"** మరియు "రిసోర్సే లేకుండా ప్రాతివదికన" నిర్వహించబడుతుందని దయచేసి గమనించండి, ఆభరణాలకు లేదా వాటి వేలానికి సంబంధించిన ఏవైనా క్లెయిమ్‌లు, వివాదాలు లేదా అభ్యంతరాలకు డిసిబి బ్యాంక్ ఎటువంటి విధాలుగానూ బాధ్యత వహించదు.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేది : 14.11.2026

సం/- అధికృత అధికారి
డిసిబి బ్యాంక్ లిమిటెడ్

టిటిడికి రూ.10 కోట్లు విరాళం

ప్రజాశక్తి - తిరుమల

హైదరాబాద్‌కు చెందిన యాత్రికుడు కొడాలి శ్రీకాంత్ టిటిడి శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు శుక్రవారం రూ.పది కోట్లు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగ నాయకులు మండపంలో టిటిడి అదనపు ఇఒ సిహెచ్.వెంకయ్య చౌదరికి విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా దాతను అదనపు ఇఒ అభినందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఒ మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ హామీ అమలు చేయాలి

- ఎపిసిసి అధ్యక్షులు షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పెట్టుబడులకు స్వర్గధామమని చెప్పుకునే రాష్ట్రంలో కనీసం పేద విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించడానికి దిక్కులేదని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. విద్యార్థుల ప్రాణాలతో, జీవితాలతో చెలగాటం ఆడుతున్నందుకు కూటమి ప్రభుత్వం సిగ్గుపడాలని శుక్రవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓవైపు లక్షల కోట్ల పెట్టుబడులంటూ భారీ ప్రచారాలు చేస్తూనే, మరోవైపు రూ.వేలకోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి విద్యార్థులను ఆత్మహత్యాయత్నాలకు పురిగొల్పుతున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే బకాయిలన్నీ క్లియర్ చేస్తామన్న హామీ, నేరుగా కాలేజీల ఖాతాలకే నిధులు జమ చేస్తామన్న వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు.

ప్రత్తిపాడులో దారుణం

- పసికందు మృతదేహాన్ని పీక్కుతిన్న వీధి కుక్కలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు(కాకినాడ జిల్లా)

కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో శిశువు మృతదేహాన్ని కుక్కలు పీక్కుతిన్న హృదయ విదారకమైన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ప్రత్తిపాడులోని ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగా ఉన్న టివిఎస్ షోరూమ్ పక్కన మృత శిశువును వీధి కుక్కలు తింటుండగా స్థానికులు గుర్తించారు. కుక్కలను చెదరగొట్టి పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే శిశువు మృతదేహం భాగాలు విడిపోయి చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. శిశువు మృతదేహ భాగాలను ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పసికందు మృతదేహం అక్కడకికి ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

విద్యార్థుల జీవితాలకు ప్రభుత్వం ఉరితాడు

- వైసిపి అధినేత జగన్
- ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలతో అవస్థలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలకు ఉరితాడు బిగించిందని, మనోవేదనతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. చిత్తూరులోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి ముఖ్యమంత్రి, ప్రస్తుత విద్యాశాఖ మంత్రే కారణమన్నారు. ప్రభుత్వం ఫీజులు కట్టకపోవడంతో తమకు ఈ దుస్థితి వచ్చిందని, విద్యార్థులు గతంలోనూ ఆత్మహత్యలకు పాల్పడ్డారని, రోడ్డెక్కి తమ ఆవేదనను, ఆగ్రహాన్ని వెళ్లగక్కినా ప్రభుత్వానికి పట్టనట్లే ఉన్నారని తెలిపారు. పైగా టాపిక్ డైవర్ట్ చేసే ప్రయత్నం కూడా చేస్తున్నారని, బాధ్యతలను పూర్తిగా వదిలేయడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి క్షణం నుంచే పేదలను ఉన్నత చదువులకు దూరం చేసే కుట్రలో భాగంగా, ఫీజు రీయంబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాలను నిర్వీర్యం చేసి, బంగారం లాంటి పేద పిల్లల భవిష్యత్‌ను నాశనం చేశారని విమర్శించారు. ఈ విద్యా సంవత్సరం చివరి వరకూ చూసుకుంటే 13 త్రైమాసికాలకు, ప్రతి త్రైమాసికానికి రూ.700 కోట్ల చొప్పున విద్యాదీవెన కింద ఇవ్వాల్సిన మొత్తం రూ.9,100 కోట్లు ఉందని, ఇవి కాకుండా 2024 ఏప్రిల్, 2025 ఏప్రిల్, 2025 ఏప్రిల్‌కు గానూ ఒక్కో ఏడాది రూ.1,100 కోట్ల చొప్పున మూడేళ్లకు ఇవ్వాల్సిన వసతి దీవెన బకాయిలు రూ.3,300 కోట్లు, మొత్తంగా ఈ రెండు పథకాలకు ఖర్చు చేయాల్సింది రూ.12,400 కోట్లని తెలిపారు. ఇప్పటి వరకూ ఇచ్చింది రూ.1,100 కోట్లేనని పేర్కొన్నారు. ఇంకా రూ.9,600 కోట్లకు పైగా బాకీ ఉందన్నారు. ఇంత బకాయిలు పెడితే పేద పిల్లలు ఎలా చదువుకుంటారని, వారి భవిష్యత్‌తో, చివరకు వారి ప్రాణాలతో ఆడుకునే హక్కు ప్రభుత్వానికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఆ భారాన్ని పిల్లలు, వారి తల్లిదండ్రులపై మోపుతున్నాయని, తమ ఫీజులను వసూలు చేయడానికి, విద్యార్థులపై ఒత్తిడి తెచ్చి, ఫీజులు కట్టకపోతే పరీక్షలు రాయనివ్వబోమని, సర్టిఫికెట్లు ఇవ్వబోమని చెబుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చదువులు కొనసాగించలేక కొందరు పనులకు వెళ్తుంటే, ఒత్తిళ్లు భరించలేక కొంతమంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నారని విమర్శించారు.

మతిస్థిమితం లేని వ్యక్తి వీరంగం

- వృద్ధునిపై కత్తితో దాడి చేసి హత్య

ప్రజాశక్తి - అంబాజీపేట (డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా)

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం పుల్లేటికుర్రులో మతిస్థిమితం లేని వ్యక్తి కత్తి పట్టుకుని వీరంగం సృష్టించాడు. ఒక వృద్ధుడిని నరికి హత్య చేశాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన పిట్ట ప్రసాద్ కొబ్బరికాయలు దింపులు తీస్తూ జీవనం సాగించేవాడు. కొన్ని రోజులుగా ఆయన మతిస్థిమితం కోల్పోయి గ్రామంలో తిరుగుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం సుమారు ఆరు గంటల సమయంలో కొబ్బరి దింపునకు ఉపయోగించే కత్తిని తీసుకుని గ్రామంలో కలియతిరిగాడు. మార్కెట్ సమీపంలోని రామాలయం వద్ద నడిచి వెళ్తున్న మామిడిశెట్టి సత్యనారాయణపై వెనుకనుంచి కత్తితో దాడి చేశాడు. దీంతో సత్యనారాయణ (76) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కొంత మంది గ్రామస్తులు ప్రసాద్‌ను పట్టుకుని స్తంభానికి కట్టేశారు. మృతుని కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించడంతో సిఐ భీమరాజు, ఎస్ఐ సుభాని సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వీధి కుక్కల దాడిలో 30 మేకపిల్లలు మృతి

- సుమారు రూ.1.50 లక్షలు నష్టం

ప్రజాశక్తి - జియ్యమ్మవలస

పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలంలోని కన్నపుదొరవలసలో వీధి కుక్కలు బీభత్సం సృష్టించాయి. గ్రామంలోని మేకల పెంపకందారుడు బొబ్బిలి లక్ష్మణరావుకు చెందిన మేకల శాలలోకి గురువారం అర్ధరాత్రి సమయంలో వీధి కుక్కలు చొరబడి మేక పిల్లలపై దాడి చేశాయి. ఈ ఘటనలో సుమారు 30 మేకపిల్లలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. శుక్రవారం ఉదయం ఎప్పటిలాగే మేకల శాల వద్దకు వెళ్లిన రైతు లక్ష్మణరావు రక్తపు మడుగులో విగతజీవులుగా పడి ఉన్న మేకపిల్లలను చూసి కన్నీరుమున్నీరయ్యారు. తమ తాతల కాలం నుంచి మేకల పెంపకమే జీవనాధారంగా బతుకుతున్నామని, ప్రస్తుతం కౌలుకు మేకలను పెంచుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని లక్ష్మణరావు కన్నీటి పర్యంతమయ్యారు. సుమారు రూ.1.50 లక్షలు నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నారు.

ప్రభుత్వ లాంఛనాలతో మాజీ మంత్రి శత్రుచర్ల అంత్యక్రియలు

ప్రజాశక్తి - కురుపాం /జియ్యమ్మవలస (పార్వతీపురం మన్యం జిల్లా)

ఉత్తరాంధ్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు శత్రుచర్ల విజయరామరాజు అంత్యక్రియలు శుక్రవారం ఆయన స్వగ్రామమైన పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం చినమేరంగిలో ప్రభుత్వ అధికార లాంఛనాల మధ్య ముగిశాయి. పోలీసు గౌరవ వందనం, గన్ సెల్యూట్‌తో తుది వీడ్కోలు పలికారు. అనంతరం కుటుంబ సభ్యులు సంప్రదాయబద్ధంగా అంతిమ సంస్కారాలను పూర్తి చేశారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా, మూడుసార్లు ఎంపిగా, ఎమ్మెల్సీగా, పలు కీలక శాఖలకు మంత్రిగా పనిచేసిన శత్రుచర్లకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గౌరవం ప్రకటించింది. తమ నాయకుడికి కడసారి వీడ్కోలు పలికేందుకు గ్రామానికి వేలాది మంది చేరుకున్నారు. అంత్యక్రియల్లో శాసనమండలిలో వైసిపి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, మాజీ మంత్రి, మాజీ ఉమ్మడి జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు, పలువురు ఎమ్మెల్సీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.



విజయరామరాజు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న మంత్రి సంధ్యారాణి, కురుపాం, పార్వతీపురం ఎమ్మెల్యేలు తదితరులు

ఇ-వేలం విక్రయ నోటీసు

ఐబిబిఐ (లిక్విడేషన్ ప్రాసెస్) యొక్క షెడ్యూల్ ఐ మరియు రెగ్యులేషన్స్ 32 మరియు 33 తో చదువుతూ ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 క్రింద

రైన్ ఇండస్ట్రీస్ అండ్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్ లో)

సిఐఎన్ : U51100TG2013PTC086240

నమోదిత కార్యాలయం : సర్వే నం.156, చిన్న రావుళ్లపల్లి గ్రామం, బీబీనగర్ మండలం, యాదాద్రి-భువనగిరి జిల్లా, తెలంగాణ-508 124.

ఇ మెయిల్ : cirp.raine@gmail.com, మొ.నం.: 8639843267 (లిఖిత)/ 9581690448 (రాకేష్)

రైన్ ఇండస్ట్రీస్ అండ్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్ ప్రక్రియలో ఉన్న సంస్థ) ("కార్పొరేట్ డెబ్టర్")కు చెందిన ఆస్తులు, లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగంగా ఉన్నాయి. గౌరవనీయులైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి), హైదరాబాద్ బెంచ్, 03.12.2025 నాటి ఉత్తర్వుల (2025 యొక్క కేసు సంఖ్య: IA(IBC)(Liq)/15 సిపి (ఐబి)192/10/హెచ్‌డిబి/2023) ద్వారా నియమించిన లిక్విడేటర్, ఈ ఆస్తులను 'BAANKNET' ప్లాట్‌ఫారమ్ (https://ibbi.baanknet.com/eauction-ibbi/home) ద్వారా ఇ-వేలం వేయనున్నారు. ఈ విక్రయం "ఎక్కడ ఉందో అక్కడే", "ఉన్నది ఉన్నట్లుగా", "ఏమైనా ఉంది" మరియు "రిసోర్స్ లేకుండా" ప్రాతిపదికన జరుగుతుంది. దీనికి సంబంధించిన వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి :

లాట్	అసెట్స్ వివరణ	రిజర్వు ధర (రూ.)	ఇఎమ్‌డి (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	వేలం సమయం
సి-1	అస్తుల సమూహం (నిబంధన 32(సి)): యాదాద్రి-భువనగిరి జిల్లా, బీబీనగర్ మండలం, చిన్న రావుళ్లపల్లి గ్రామంలోని సర్వే నంబర్లు 156 (పి) మరియు 148 (పి) పరిధిలో, మొత్తం 1 ఎకరం 21.30 గుంటల విస్తీర్ణంలో నాలుగు భాగాలుగా ఉన్న పారిశ్రామిక భూమి (2013 నాటి డాక్యుమెంట్ నంబర్లు 3855, 3856, 4153 మరియు 4155). ఇందులో ఫ్యాక్టరీ షెడ్లు, కార్మికుల నివాస గృహాలు మరియు ఇతర కట్టడాలతో పాటు, అల్యూమినియం ఇనగాట్ ప్లాంట్ మరియు యంత్రసామగ్రి ఉన్నాయి.	1,18,07,000	11,80,700	1,00,000	11:00 AM – 12:00 Noon
ఒకవేళ 'లాట్ సి-1' (లాట్ సి-1) కోసం ఎటువంటి బిడ్ రాకపోతే, అదే రోజున ఈ క్రింది స్వతంత్ర లాట్‌లను (నిబంధన 32(ఎ) ప్రకారం) వేలం చేయడం జరుగుతుంది.					
బి-1	పార్సిల్ ఎ-3: సర్వే నం. 148 (పి)లో 0 ఎకరాల 16.40 గుంటల విస్తీర్ణం (డాక్యుమెంట్ నం. 3856/2013), ఫ్యాక్టరీ షెడ్లు మరియు ఇతర నిర్మాణాలతో సహా.	36,72,000	3,67,200	50,000	2:00 PM– 2:30 PM
బి-2	పార్సిల్ ఎల్-1: సర్వే నం. 156 (పార్ట్), విస్తీర్ణం 0 ఎకరాల 15.05 గుంటలు (డాక్యుమెంట్ నం. 4155/2013), కార్మికుల నివాస గృహాలతో (లేబర్ క్వార్టర్స్) కూడినది.	20,72,000	2,07,200	25,000	2:30 PM– 3:00 PM
బి-3	పార్సిల్ ఎల్-2: 0 ఎకరాల 15.05 గుంటలు, సర్వే నంబర్ 156 (పార్ట్) (డాక్యుమెంట్ 4153/2013) మామిడి